క్లుప్తంగా

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సత్తుపల్లిరూరల్: గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేవారు. దగ్గు, జలుబు, జ్వరం లక్షణాలున్న వారికి మందులు అందజేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నర్సింహారావు, అనిత్, ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

తల్లాడ: మండలంలోని నారాయణపురం గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళ వారం నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితర ణగా అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి కుమారుడు ధనుంజయ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కుట్టుమిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, ఎస్‌కె.కమాల్, వేమిరెడ్డి సీతారావి ఎరెడ్డి, గుర్రాల రామబ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలు

కల్లూరు: గోనెల శ్రీనివాసరావు, వాణిశ్రీ దంప తుల మనుమరాలు బూడిగ మనుశ్రీ (ఆద్య) పుట్టిన రోజు సందర్భంగా కల్లూరు బస్టాండ్ లోని ప్రయాణికులకు మంగళవారం ఉచితం గా మజ్జిగ పంపిణీ చేశారు. కల్లూరు బస్టాండ్ లో డీఎం యు.రాజ్యలక్ష్మి, వీబీఓ కిన్నెర ఆనం ద్‌కృషితో 63 వ రోజు మజ్జిగ పంపిణీ చేశారు. ధరావత్ రవి, ప్రయాణికులు ఉన్నారు.

భారీ స్క్రీన్‌పై ఫలితాల వీక్షణ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని కౌన్సిలర్ దూదిపాల రాంబాబు నివాసంలో ఏర్పాటు చేసిన భారీ డిజిటల్ స్క్రీన్‌పై నాయకులు, అభి మానులు ఎన్నికల ఫలితాలను మంగళవారం ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నర్సింహారావు, దొడ్డాకుల గోపాల రావు, టోపీ శ్రీను, వినుకొండ కృష్ణ, విరివాడ నాగభూషణం, మిద్దే శ్రీను, నరేందర్‌రెడ్డి, మానుకోట ప్రసాద్, రామారావు పాల్గొన్నారు.

అసెంబ్లీ కంటే పార్లమెంట్‌లోనే ఆధిక్యం

సత్తుపల్లిలో మెజార్టీ చరిత్రాత్మకం..

- మొదటిరౌండ్ నుంచి కాంగ్రెస్ హవానే..
- కాంగ్రెస్ అభ్యర్థికి 1,20,190 ఓట్లు, బీఆర్ఎస్ 50,782, బీజేపీ 14,626 ఓట్లు నమోదు
- కాంగ్రెస్ మెజార్టీ 69,408



విజయసంకేతం చూపిస్తున్న రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు రాగమయి, రాందాస్‌నాయక్, నాయకులు

సత్తుపల్లి: ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక మెజార్టీని సొంతం చేసుకొని సంచ లనం సృష్టించింది. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఎన్నడూ ఈ తరహా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. తొలిరౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత రెట్టింపు అవుతూ వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో 2,43,943 ఓట్లకు గాను 1,96,155 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి 1,20,190 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావుకు 50,782 ఓట్లు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు 14,626 ఓట్లు పడ్డాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డికి 69,408 ఓట్లు మెజార్టీ వచ్చింది. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌లోను కాంగ్రెస్ ఆధిక్యత కనబర్చింది. అయితే సెగ్మెంట్ల వారీగా ఫలితాలను ప్రకటించలేదు.

అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే..

2023 నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం కంటే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన మెజార్టీ ప్రత్యర్థి పార్టీలను కల వరానికి గురి చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగ మయికి 1,11,245 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు 91,805 ఓట్లు, బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావుకు 1,882 ఓట్లు వచ్చాయి. అయితే ఈ సారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి 9,065 ఓట్లు పెరగ గా, బీఆర్ఎస్‌కు 41,902 ఓట్లు వెనుకబడింది. బీజేపీకి 12,540 ఓట్లు పెరిగాయి. దీంతో ఈ సారి బీఆర్ఎస్ ఓట్లు కాంగ్రెస్, బీజేపీకి బదలాయింపు జరిగినట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఐదు మండలాల్లో..

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత రెట్టింపు అయింది. తల్లాడ మండలం లో 1వ రౌండ్ నుంచి 4వ రౌండ్ వచ్చే వరకు 11,776 ఓట్లు, 5వ రౌండ్ నుంచి కల్లూరు మండ లంలో 8వ రౌండ్ వరకు 24,334 ఓట్లు, 9వ రౌండ్ నుంచి పెనుబల్లి మండలం 13వ రౌండ్ వరకు 41,011 ఓట్లు, 14వ రౌండ్ నుంచి సత్తుపల్లి మండ లం 18వ రౌండ్ వరకు 60,278 ఓట్లు, 19వ రౌండ్ నుంచి వేంసూరు మండలం 21వ రౌండ్ వరకు 70,407 ఓట్లు మెజార్టీ వచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి బీజేపీ 14,422 ఓట్లు రావ టం గమనార్హం. సత్తుపల్లి పట్టణం, మండలంలో గణనీయంగా 4వేలకుపైగా ఓట్లు బీజేపీ చేజిక్కించుకుంది.

ఫలించిన 'మట్టా' వ్యూహం

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్య ధిక మెజార్టీ కై వసం చేసుకోవటంపై ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతుల వ్యూహం ఫలించినట్లైంది. పార్లమెంట్ ఎన్నిక లను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గత అసెం బ్లీ ఎన్నికల్లో జరిగిన చిన్నచిన్న పొరబాట్లు సరిదిద్దుతూ చర్యలు చేపట్టి కాంగ్రెస్ పార్టీకి సంచ లన మెజార్టీ సాధించటంలో సఫలీకృతుల య్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిం చినట్లే పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రచారాన్ని ఇద్దరు నేతలు తమ భుజస్కందాలపై వేసుకొని వ్యూహ ప్రతివ్యూహాలను పన్నారు.

వలస లీడర్లకు స్థానం లేదు..

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిని పార్టీలోకి చోటు లేదంటూ వల సలను అంగీకరించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి తేల్చిచెప్పటంతో కాంగ్రెస్ కార్య కర్తల్లో నూతనోత్తేజం నెలకొంది. అసెంబ్లీ ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి పార్టీలో గుర్తింపునిస్తామని, వలస లీడర్లను పార్టీలోకి చేర్చుకోమని, కార్యకర్త స్థాయి వారిని మీ అనుమతితో తీసుకుంటామని ఎన్నికల ముందు పదేపదే చెప్పటం కాంగ్రెస్ కార్యకర్తలకు ఊపునిచ్చింది.

మంత్రులు పొంగులేటి, తుమ్మల ప్రచారం..

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ లకు సంపూర్ణ సహకారం అందిస్తూ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీకి ఊపు ఇచ్చినట్లైంది. ఎమ్మెల్యే మట్టా రాగమయి ఏ నిర్ణయం తీసుకున్నా.. అదే తుది నిర్ణయమని మంత్రులు భరోసా ఇవ్వటంతో కాంగ్రెస్ కార్యకర్తలు రెట్టిం చిన ఉత్సాహంతో ఎంపీ ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డి పని చేశారు.

మధిరలోనూ అదే హవా..

మధిర: పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన రామసహాయం రఘు రాంరెడ్డికి మధిర అసెంబ్లీ నియోజకవర్గంలో భారీ మెజార్టీ వచ్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిక ల్లో మధుర నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్కకు 35,452 ఓట్లు మెజార్టీ రాగా, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన రామ సహాయం రఘురాంరెడ్డికి 69,306 ఓట్ల మెజార్టీ వచ్చింది.

మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి మొత్తం 11,4087 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు 50,617 ఓట్లు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు 9,074 ఓట్లు వచ్చాయి. మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం గా, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్‌శాఖ మంత్రిగా బాధ్య తలు చేపట్టడం ఎన్నిక సమయంలో ఇచ్చిన కొన్ని హామీలను నెరవేర్చడంతో పాటు భట్టి విక్రమార్క ప్రచారం నిర్వహించారు. దీంతో ఈ నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు స్థాయిలో భారీ మెజార్టీ వచ్చింది.

మండలాల వారీగా...

ముదిగొండ మండలంలో రఘురాం రెడ్డికి 6,631 ఓట్ల మెజార్టీ, చింతకాని మండలంలో 10,031 మెజార్టీ వచ్చింది. బోనకల్ మండలంలో 10,462, మధిర మండలంలో రఘురాం రెడ్డికి 15,348 ఓట్లు మెజారీ, ఎర్రుపాలెం మండలంలో 13,455 ఓట్లు మెజార్టీ వచ్చింది. ఎంపీ అభ్యర్థికి 7,326 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగే శ్వరరావుకు 1,490 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవ ర్గం నుంచి గతంలో పోటీ చేసిన ఏ పార్టీ అభ్యర్థికి కూడా ఇంత మెజార్టీ రాలేదని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైరాలోనూ తగ్గని జోరు..

- 61,778 ఓట్ల మెజార్టీ సాధించిన కాంగ్రెస్
- 18 రౌండ్లలో అదే హవా

వైరా: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వైరా నియో జకవర్గం మొట్టమొదటి సారి కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థిగా మాళోత్ రాందాస్ నాయక్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నిక లలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి డబుల్ మెజార్టీని నియోజకవర్గ ఓటర్లు అందించారు. మొత్తం 18 రౌండ్లలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి తన ఆధిపత్యాన్ని కొనసాగించారు. మొత్తం 14 టేబుళ్లలో 18 రౌండ్లు గా విభజించిన అధికారులు నియోజకవర్గ వ్యాప్తం గా 252 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రతీ పోలింగ్ బూత్‌లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి తన హవా కొనసా గించారు. మొత్తం 1,93,389 ఓట్లు ఉండగా 1,56,782 ఓట్లు పోలయ్యాయి. వీటిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘు రామరెడ్డికి 98,280 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 36,502 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు 11,806 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డికి 61,778 ఓట్ల మెజార్టీ లభించింది. నియోజకవర్గం లో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల లో ఏ పార్టీ అభ్యర్థికి రానన్ని ఓట్లు సాధించారు.

రౌండ్	రఘురాంరెడ్డి	నామా నాగేశ్వరరావు	తాండ్ర వినోద్ రావు	ఆధిక్యం
1	4,455	1,615	535	2,840
2	5,209	1,539	870	3,670
3	6,071	144	684	4,587
4	5,409	2,020	662	3,389
5	5,860	2,178	953	3,682
6	4,368	2,505	423	1,863
7	4,720	2,436	543	2,284
8	4,839	2,110	556	2,729
9	5,941	1,856	744	4,085
10	5,622	2,246	591	3,376
11	6,906	3,009	882	3,897
12	5,703	2,064	946	3,639
13	6,041	2,034	609	4,007
14	6,251	1,847	615	4,404
15	4,251	1,433	664	2,818
16	5,232	1,876	475	3,356
17	4,918	1,950	466	2,968
18	6,384	2,300	588	4,084
మొత్తం	98,280	36,502	11,806	61,778

శ్రీ భక్తాంజనేయస్వామికి జలాభిషేకం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామికి మంగళవారం భక్తులు జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష పూజలు చేశారు. అనంతరం నాగేశ్వరరావు సతీమణి శేషుకుమారి జ్ఞాపకార్థం భక్తులకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగుం డ్ల కృష్ణయ్య, బొంతు మాధవరావు, పురుషోత్తం, రజిని, రాజ్యం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జలాభిషేకంలో పాల్గొన్న మహిళలు

దాడి ఘటనలో ఒకరిపై కేసు

చింతకాని: దాడి ఘటనలో స్థానిక పోలీస్‌స్టే షన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మం డల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బొమ్మకంటి వీరబాబు తన పొలంలో సోమవారం పైపులైన్ నిర్మాణం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన బొమ్మకంట అచ్చయ్య గొడవ పడి వీరబాబును కర్రతో దాడిచేయడంతో వీరబాబు తలకు గాయ మైంది. ఈ మేరకు వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అచ్చయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎర్రుపాలెం: మండలంలోని వెంకటాపురం, ఎర్రుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్లకు కరంట్ సర ఫరా అయ్యే 33 కేవీ విద్యుత్ లైన్లకు మరమ్మ తుల కారణంగా బుధవారం ఉదయం 7-30 నుంచి 9 గంటల వరకు సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని స్థానిక ఏఈ అనూష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియో గదారులకు తమకు సహకరించాలని ఏఈ కోరారు.

ప్రజా పోరాటాలే ధ్యేయం..



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

కారేపల్లి: ప్రజా పోరాటాలే కమ్యూనిస్టుల ధ్యేయ మని, పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపే సత్తా ఉం దని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గాదెపాడు గ్రామంలో ఇటీ వల మృతి చెందిన సీపీఎం నాయకులు భూక్యా జగ్యా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపన ప్రజా చైతన్యంతోనే సాధ్యమని, ప్రలోభాలకు లొం గితే హక్కులను కోల్పోతామన్నారు. సీపీఎం ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న పార్టీపై విశ్వాసంతో తుది వరకు సీపీఎంలో కొనసాగి ప్రజాపక్షాన నిలిచిన జగ్యా అందరికి ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ కార్యకర్త పని చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, బాణోతు బన్సిలాల్, భూక్యా లక్ష్మణ్, కేసగాని రామ్మూర్తి కర పటి సీతారాములు, వీరబోయిన వీరన్న, ఎంపీటీసీ సోనిజామ్లా, మాజీ సర్పంచ్ కేలోతు స్వప్న సూర్య కుమార్, జంపాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, భూక్యా పూర్యా, సోమ్లా, చైతన్య నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

నకిలీలతో.. జర జాగ్రత్త..!

విత్తనాల కొనుగోళ్లలో అప్రమత్తత అవసరం

- ఆదమరిస్తే భారీ నష్టం తప్పదు
- ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలకే ప్రాధాన్యత ఇవ్వాలి
- అధికారుల సూచనలు పాటిస్తే రైతులకు మేలు



ఫెర్టిలైజర్ దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

వైరారూరల్: వానాకాలం పంటల సాగుకు సమయం ఆసన్నమైంది. ప్రతీ వ్యవసాయ సీజన్‌లో దళారులు నకిలీ విత్తనాలు విక్రయించేందుకు సన్న ద్ధం కావడం ఆనవాయితీగా వస్తుంది. తక్కువ ధరకే విత్తనాలు వస్తున్నాయని కొనుగోలు చేసి రైతు లు మోసపోవద్దు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్త నాలు మాత్రమే కొనుగోలు చేయాలి. దీని కోసం వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. లేదంటే దళారుల చేతిలో మోసపోవడమే కాకుండా తాము సాగు చేసిన పం టలకు పలు రాకాల తెగుళ్ల ఆశించి దిగుబడులు కోల్పోవాల్సిన పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉం ది. ఈ క్రమంలో తమ సూచనలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడి పొందవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

మండలంలో ఇలా..

మండలంలో వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద సుమారు 25 వేల ఎకరాలకు పైగా సాగు భూమి ఉంది. ఏటా వానాకాలం సీజన్‌లో సింహభాగం వరి సాగు చేస్తారు. దీనితో పాటు పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలను కూడా సాగు చేయడం ఆనవాయితీ. వానాకాలం పంటల సాగు సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతులు ఇప్పటికే పొలాల్లో ఎరువులు తోలడం, దుక్కులు దున్నడం ప్రారంభించారు. రుతుపవనాల సమయం కూడా ఆసన్నమవ్వడంతో రైతులు తమ పొలాలను దున్నే పనుల్లో నిమగ్నమయ్యారు. వాతావరణం పూర్తిస్థా యిలో అనుకూలిస్తే మరో నెల రోజుల్లో రైతులు విత్తనాలు చల్లే పనులు చేపట్టనున్నారు. ఇక్కడ ముఖ్యంగా వరికి ప్రాధాన్యమిస్తారు. ఈ తరుణం లో వర్షాలు సంవృద్ధిగా కురిస్తే పంటపైన దృష్టి సారించనున్నారు. వ్యవసాయశాఖ ద్వారా అందిం చే రాయితీ విత్తనాలు ప్రతి ఏడాది కొద్ది మేర ఆల స్యంగా వస్తుండడంతో రైతులు ప్రైవేటు దుకాణాల్లో లభించే విత్తనాలపై ఆధారపడుతున్నారు. తక్కువ ధరలో ఎక్కువ దిగుబడి ఇచ్చే విత్తనాలు తమ వద్ద లభిస్తాయంటూ కొందరు వ్యాపారులు ఇప్పటికే రైతులను మభ్యపెడుతున్నారు.

భారీ నష్టం తప్పదు..

నకిలీ విత్తనాల బారీనపడి రైతులు ప్రతి ఏడాది అధికంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాలను ముందే గుర్తించకపోతే నష్టపోక తప్పదని వ్యవసాయశాఖ అధికారులు హెచ్చరిస్తు న్నారు. అధికారుల సూచనలు, జాగ్రత్తలు తప్పక పాటించాల్సిందిగా కోరుతున్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే నష్టపోయిన రైతులు సంబంధిత కం పెనీల నుంచి నష్టపరిహారం పొందవచ్చు.

దుకాణాల్లో తనిఖీలు..

వానాకాలం సీజన్ సమీపిస్తుండడంతో నకిలీ విత్త నాలు విక్రయించకుండా మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయశాఖ అధికారులు పోలీసు శాఖ, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎవరైన నకిలీ విత్త నాలు రైతులకు విక్రయిస్తే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. విత్తన ప్యాకె ట్లతో పాటు పిచికారి మందులు తదితర అంశాలకు సంబంధించిన వాటి రికార్డులను అధికారులు ఆయా ఫర్టిలైజర్ దుకాణాల్లో పరిశీలిస్తున్నారు.

రశీదు తీసుకోవాలి..



ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్త నాలు కొనుగోలు చేసిన వెం టనే దుకాణాదారుల నుండి రైతులు తప్పకుండా రశీదు తీసుకోవాలి. విత్తనాలు కొను గోలు చేసే ముందు ప్రతి రైతు ప్యాకెట్లపై తయారు, ముగింపు తేదీలను పరిశీలించాలి. అలాగే కుళ్లుగా ఉండే విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయొద్దు. అలాంటి విత్తనాలతో అధిక శాతం మోసాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

– ఎస్.పవన్‌కుమార్, మండల వ్యవసాయధికారి, వైరా

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు..

- కొత్త వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు అమ్మేవారిని నమ్మొద్దు.
- ప్యాకెట్లలో కాకుండా సంచుల ద్వారా కిలో లెక్కన అమ్మే విత్తనాలు నకిలీ అని తెలుసుకోవాలి.
- ప్యాకెట్లపై విత్తనాలకు సంబంధించి తయారీ తేదీ, గడువు ముగింపు తేదీలు రెండూ తెలుసుకోవాలి.
- ప్రభుత్వ గుర్తింపు పొంది, ప్రభుత్వ ముద్ర కలిగిన విత్తన ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన వెంటనే సదరు వ్యాపారి వద్ద నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి.
- పత్తి విత్తనాలు అధికంగా కొనుగోలు చేసే రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా వ్యవహరించాలి.
- రైతులు ప్రభుత్వ లైసెన్స్ పొంది దుకాణాల లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి.
- దుకాణ యజమానులు రైతులకు అవగాహన కల్పించేలా స్టాక్ బోర్డులు, విత్తన ధరల పట్టిక పొందుపర్చాలి

గెలుపుపై పార్టీ శ్రేణుల సంబురాలు

సత్తుపల్లిటౌన్: ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి విజయం సాధించటంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, టీడీపీ, జనసేన పార్టీలు సత్తుపల్లిలో సంబురాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. రింగ్ సెంటర్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన యుడు తుమ్మల యుగంధర్, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య తో కలిసి కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఎన్టీఆర్ విగ్ర హానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నర్సింహారావు, చలసాని సాంబశివరావు, నున్నా రత్నాకర్, మట్టా ప్రసాద్, నాని, గాదె చెన్నకేశవరావు, వడ్లపట్ల ఫణి కుమార్, దూదిపాల రాంబాబు పాల్గొన్నారు.

తల్లాడ: ఖమ్మం పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో తల్లాడ మండలంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సం దర్భంగా తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్‌లో బాణా సం చా కాల్చారు. కాంగ్రెస్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేశారు. స్వీట్స్ పంపిణీ చేశారు.

బీజేపీ నాయకులు..

కొణిజర్ల: దేశంలో ఎన్‌డీఏ కూటమి అత్యధిక సీట్లు సాధించడం, తెలంగాణలో 8 స్థానాలలో బీజేపీ అభ్యర్థులు గెలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ కొణి జర్లలో బీజేపీ కార్యకర్తలు సంబురాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కొణిజర్ల సెంటర్‌లో బాణా సంచా పేల్చి ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభి షేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బండారు నరేష్ బాబు, మం డల అధ్యక్షుడు తుప్పతి మల్లిఖార్జున్, తుప్పతి నరే ష్, పెనుగొండ నాగార్జున, వేణు, బండారు నాగ రాజు, కంకణాల రాంబాబు, గుండ్ల సాయికుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: తెలంగాణలో బీజేపీ ఎనిమిది పార్లమెంట్ సీట్లలో గెలుపొందడం, కేంద్రంలో ఎన్‌డీఏ కూటమి అధిక సీట్లు రావడంతో బీజేపీ ఆధ్వర్యంలో సం బురాలు జరుపుకున్నారు.



సత్తుపల్లిటౌన్: కేక్‌కట్ చేస్తున్న మువ్వా విజయబాబు, తుమ్మల యుగంధర్



తల్లాడ: కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు



కొణిజర్ల: మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు